



## నేడు సీఎం జగన్ అధ్యక్షతన వైసీపీ కీలక సమావేశం


RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

ఏప్రియల్ : 22 సోమవారం సంపుటి : 28 సంచిక : 84


# ప్రచారంలో దూసుకుపోతున్న తాటిపర్తి



అగ్ని న్యూస్, ఎర్రగొండపాలెం: ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రజలతో మమేకమవుతూ, ఆయా వృత్తుల వారిని పలకరిస్తూ, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మమ్మల్ని గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ఆదివారం ఎర్రగొండపాలెం పట్టణంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. టీ బంకు వద్ద టీ సర్వే చేస్తూ మాంసం దుకాణం వద్ద మాంసం కొడుతూ చేపల దుకాణం వద్ద చేపలు అమ్ముతూ చంద్రశేఖర్ ప్రచారానికి వన్నెతెచ్చారు. ఈసందర్భంగా ప్రజలు ఆయన తో నియోజకవర్గంలోని పలు సమస్యలను ప్రస్తావించి, ఎమ్మెల్యే అయ్యాక వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా తాటిపర్తి మాట్లాడుతూ మరోసారి


2 లో


# వచ్చే ఎన్నికల్లో

## వైఎస్ఆర్ కాంగ్రెస్ ను గెలిపించండి



## టీడీపీ ని వీడి

# వైకాపా లో చేరిన 50 కుటుంబాలు



అగ్ని న్యూస్,కంభం: పట్టణంలోని మాజీ ఎంపీటీసీ చిక్కుడు రోశయ్య కుమారులతో పాటు రజక, బెస్త,కాపు,బీసీ సోదరులు 50 కుటుంబాలుటీడీపినీ వీడి వైయస్సార్ సీపీ లోకి చేరారు. వీరందరికీ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ శాసన సభ్యులు ఉడుముల శ్రీనివాస రెడ్డి ,కంభం మాజీ జెడ్పీటీసీ జాకీర్ హుస్సేన్,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth



## నేడు సీఎం జగన్ అధ్యక్షతన వైసీపీ కీలక సమావేశం

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, అమరావతి: సిఎం జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన రేపు సోమవారం వైకాపా ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వైసీపీ మేనిఫెస్టో ఫైనల్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 26 లేదా 27న వైసీపీ మేనిఫెస్టో రిలీజ్ చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

## ప్రచారంలో దూసుకుపోతున్న తాటిపర్తి

మొదటి పేజీ తరువాయి

జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తు పై ఓటువేసి గెలిపించాలని కోరారు.ప్రచార కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ ను గెలిపించండి

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, పొదిలి: పొదిలి నగర పంచాయతీ లోని 8, 9 వార్డులలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు కోడలు,అన్నా కృష్ణ చైతన్య సతీమణి అన్నా అనుష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఓటర్లను కలుస్తూ వచ్చే ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి గా చేయడం కోసం మనమంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మార్కాపురం ఎమ్మెల్యే గా మా మామ అన్నా రాంబాబును, ఒంగోలు ఎంపీ గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.ప్రచార కార్యక్రమంలో అన్నా రాంబాబు కుమార్తె సౌజన్య,పట్టణ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు షేక్ నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురాంతకం లో పోలీసు కవాతు



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: మండల కేంద్రం త్రిపురాంతకంలో ఆదివారం పోలీస్ కవాతు నిర్వహించారు.ఈ కవాతు ను సీఐ సుబ్బారావు,యస్ ఐ సాంబ శివయ్యలు పర్యవేక్షించారు. ప్రత్యేక పోలీసు బలగాలు ఈ కవాతు లో పాల్గొన్నాయి.ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలను ఎటువంటి అశాంతి లేకుండా మంచి వాతావరణం లో నిర్వహించడం కోసం ప్రజల సహకారం అవసరం అని అన్నారు. అల్లరి మూకలు, తప్పుడు కథనాలు ప్రచారం చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు.

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై సబ్ కలెక్టర్ సమీక్ష



అగ్ని న్యూస్, మార్కాపురం: శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు మంగళవారం వేకువజామున కళ్యాణం తో ప్రారంభం కానున్నాయి. ఈనేపథ్యంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ పాలకమండలి ప్రత్యేక దృష్టి సారించింది. కాగా బ్రహ్మోత్సవాలు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా జరిపేందుకు పలు ప్రభుత్వ శాఖల అధికారులతో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ఆదివారం ఆయన ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు శాఖల అధికారులకు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు.సమీక్ష సమావేశం లో డియస్పీ బాల సుందరరావు,సిఐ ఆవుల వెంకటేశ్వర్లు,ఈఓ గొలమారు శ్రీనివాసరెడ్డి,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న కందుల రోహిత్ రెడ్డి ప్రచారం



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి ల విజయాన్ని కాంక్షిస్తూ కందుల రోహిత్ రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. మార్కాపురం జిల్లా కావాలన్నా ,పశ్చిమ ప్రకాశం అభివృద్ధి చెందాలన్నా నిరుద్యోగులకు ఉద్యోగఅవకాశాలు కల్పించాలన్న టిడిపిప్రభుత్వం అధికారంలోకి రావాలని ఒక్కసారి అవకాశం ఇచ్చి కందుల నారాయణరెడ్డి ని గెలిపించాలని కోరారు. తర్లుపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య, కార్యదర్శి ఈర్ల పెద్ద కాశయ్య, టిడిపి యూత్ అధ్యక్షులు మేకల వెంకట్, టిడిపి మండల నాయకులు కాలంగి శ్రీనివాసులు, గోసు నరసింహ, గోసు వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు వెలుగు కాసిరావు, గుంటూ మోషే,టీడీపీ నాయకులు పులికూరి జాన్ బనియన్, ఈర్ల శ్రీనివాసులు వెన్న వెంకటరెడ్డి, కోలగట్ల గంగాధర్ రెడ్డి ఐ టి డి పి దొండపాటి శ్యామ్, చింతం గణేష్ సాయి, రాజారపు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తలమల్ల లో టీడీపీ ఎన్నికల ప్రచారం



అగ్ని న్యూస్, పొదిలి: పొదిలి మండలంలోని తలమల్ల పంచాయతీ లో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం కందుల విష్ణేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణేష్ రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని,ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పొదిలి మండలం తెలుగుదేశం నాయకులు, తలమల్ల పంచాయతీ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## కంభం లో టీడీపీ ఎన్నికల ప్రచారం



అగ్ని న్యూస్, కంభం: కంభం పట్టణంలో ఆదివారం టీడీపీ నాయకులు కాపవీధి, దాల్ సాబ్ వీధి ఇంటింటికి తిరిగి ఎన్నిక ప్రచారం నిర్వహించారు. మే 13వ తేదీ న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు ఎన్డీయే కూటమి శాసన సభ అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డి కి, పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అశోక్ రెడ్డి సోదరుడు జగన్నాథ్ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం లో బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు,కంభం మండల అధ్యక్షులు తాడిసెట్టి ప్రసాద్,మండల నాయకులు సందు నారాయణ,కార్యదర్శి రంగనాయకులు సంయుక్త కార్యదర్శులు వేము ప్రవీణ్ కుమార్,శివ కేశవ,నల్లబోతుల గోపి చంద్,బొగెం శ్రీను,శేషు,ప్రసాద్,చంద్ర,కృషం శెట్టి కాశయ్య, నవత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యస్. మునగపాడులో ఇంటింటికి మన కందుల



అగ్ని న్యూస్,కొనకనమిట్ల: మండలంలోని యస్.మునగపాడు గ్రామంలో కందుల నారాయణరెడ్డి సోదరుడు కందుల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి మన కందుల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి ని, ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండల తెలుగుదేశం నాయకులు, మునగపాడు గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# తురిమెళ్ళ లో టీడీపీకి భారీ షాకిచ్చిన మైనార్టీలు

## - వైస్సార్సీపీ లో చేరిన 120 మైనార్టీ కుటుంబాలు



అగ్ని న్యూస్, కంభం:

గిద్దలూరు వైయస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ.నాగార్జున రెడ్డి సమక్షంలో తురిమెళ్ళ గ్రామానికి చెందిన షేక్.రసూల్, ఎంపీటీసీ.ఖాసీంబి ఆధ్వర్యంలో 120 మైనార్టీ కుటుంబాలు టీడీపీ ని వీడి వైయస్సార్ సీపీ తీర్ధం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా వారికీ ఎమ్మెల్యే కేపీ.నాగార్జున రెడ్డి ,వైయస్సార్ కాంగ్రెస్పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్య క్రమంలో రసూల్ మాట్లాడుతూ కంభం మండలం లోని మైనార్టీ సోదరులంతా గిద్దలూరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి,కేపీ.నాగార్జున రెడ్డి ని,ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)